# సింగిల్ పేజీ కథలు

## సేవాఫలం

సత్యం మనసంతా ఆనందంగా ఉంది. ఇంకో నాలుగురోజుల్లో అతను ఓ ఫ్లాటుకు సొంతదారుడు కాబోతున్నాడు.

నిజానికి అతను సొంతంగా ఓ ఇల్లు కట్టుకోవాలని ఎన్నాళ్ళనుంచో కలలు కంటున్నాడు. ముందుగా ఫ్లాటుకోసం డబ్బు దాస్తూ వచ్చాడు. అది ఈనాటికి ఎనభై వేలయింది. డబ్బు మొత్తం చెల్లించే పక్షంలో గురువారం ఫ్లాటు రిజిష్టరు చేయించి ఇస్తానని ఫ్లాటు ఓనర్ అన్నాడు. కనుక ఫ్లాటు ధరతోపాటు రిజిస్ట్రేషన్ ఖర్చులకు కూడా తాను దాచుకొన్నది సరిపోతుంది. ఇంకో రెండేళ్ళు కాస్త డబ్బులు దాచుకొని, తర్వాత బ్యాంకులోను తీసుకొని ఇల్లు కట్టడం ప్రారంభించాలి.



ఇల్లు తాళం వేసి ఉండటం చూసి ప్రక్కింట్లో అడిగాడు.

''మీ నాన్నగారికి ఆయాసం ఎక్కువైతే వాసంతి హాస్పిటల్‌కి తీసుకెళ్ళిందండీ. ఆయన్ను అడ్మిట్ చేసుకొన్నారనీ, మీరు రాగానే పంపమని ఇందాకే ఫోన్ చేసి చెప్పింది'' ప్రక్కింటావిడ తాళంచెవులిస్తూ చెప్పింది.

''ఏ హాస్పిటల్?''

ఆమె చెప్పింది. వెంటనే హాస్పిటల్ చేరుకొన్నాడు. బయటే ఉన్న వాసంతిని అడిగాడు.

''నాన్నగారికెలా వుంది? డాక్టరుగారేమన్నారు?''

''ఇంకా అలాగే వుంది. ఆయాసం వల్ల ఊపిరి తీయడం కష్టమౌతున్నది. ఐ.సి.యులో ఉన్నారు. ముందు పదివేలు కట్టమంటున్నారు. మీకోసం ఆఫీసుకు ఫోన్ చేస్తే బయటకు వెళ్ళారని చెప్పారు.''

''అవును. ఫ్లాటు విషయం గురించి సుబ్బారావుగారింటికి వెళ్ళాను.''

''ఏమన్నారు?'' ఆతృతగా అడిగిందామె.

''తర్వాత చెప్తాలే. ముందు బ్యాంకులో డబ్బు డ్రా చేయాలి. నాన్నగారిని చూస్తూ ఉండు.''

వాచీ చూసుకుంటూ బయటకు నడిచాడు సత్యం.

★ ★ ★

ఈజీ చైర్‌లో కళ్ళు మూసుకొని పడుకొని ఉన్న సత్యాన్ని చూస్తున్న వాసంతి మనసు జాలితో నిండిపోయింది. ఫ్లాటు కొనాలని ఎన్నో ప్రయత్నాలు చేసి ఎక్కడెక్కడో తిరిగి తీరా అతని కల నిజమయ్యే సమయానికి తండ్రి అనారోగ్యంతో హాస్పిటల్‌పాలవడం, డెబ్బైవేలు మంచినీళ్ళలా ఖర్చయిపోవడం ఒక దెబ్బైతే, అతని తండ్రి కూడా దక్కకపోవడం ఇంకా పెద్ద దెబ్బైంది. డబ్బు గురించి బాధపడకుండా, తండ్రి ఆరోగ్యం గురించే తపించిన అతని వ్యక్తిత్వానికి, మంచితనానికి మనసులోనే అభినందించింది వాసంతి.

ఇంతలో ''నాయనా సత్యం'' అంటూ వచ్చిన శాస్త్రిగారిని ఇద్దరూ లోపలికి ఆహ్వానించారు. ఆయన సత్యం తండ్రికి స్నేహితుడు. ఇద్దరూ ఒకే డిపార్ట్‌మెంట్‌లో కలసి పనిచేసి రిటైరైనవారు.

''సత్యం నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలయ్యా. ఇరవై ఏళ్ళ క్రిందట మేమంతా ఫ్లాట్లు వేసుకోవడానికి స్థలం కొనడం, దానికి కొన్ని అడ్డంకులు వచ్చి లే అవుట్ అప్రూవ్ కాకపోవడం, కోర్టులో కేసు జరగడం నీకు తెలిసిన విషయమే. దానిపై మేమంతా ఆశ కూడా వదులుకున్నాము. కాని ఇప్పుడు అది అప్రూవ్ అయి గవర్నమెంటు పర్మిషన్ కూడా వచ్చేసింది. ఇంకో నెలరోజుల్లో ఫ్లాట్లు వేయడం, మెంబర్లందరికీ కేటాయించడం జరుగుతుంది. మీనాన్న ఆనాడే మూడు వేలు కట్టేశాడు కనుక ఆయనపేర కూడా ఒక ఫ్లాటు ఉంటుంది. ఆయన ఏకైక వారసుడిగా అది నీకు వస్తుంది. నీవు రిజిస్ట్రేషన్ ఖర్చులు మాత్రం పెట్టుకొంటే చాలు. ఇప్పుడు అక్కడ ఫ్లాటు విలువ రెండు లక్షలుంటుంది తెలుసా?''

చెప్పడం ఆపి సత్యం వంక చూశారాయన. సత్యం ఆనందంతో మాట రాక ఆనందబాష్పాలతో తండ్రి ఫోటో వంకే చూస్తున్నాడు కృతజ్ఞతాభావంతో.

శాస్త్రిగారు అతని భుజం తడుతూ ''నిస్వార్థంగా తల్లిదండ్రులకు చేసిన సేవలు, త్యాగాలను భగవంతుడు తప్పక గుర్తిస్తాడయ్యా'' అన్నారు తానూ మిత్రుడిని తలచుకొంటూ.

**-సి.ఎన్.చంద్రశేఖర్ (చిత్తూరు)**

## ఫైనాన్స్ కంపెనీ

అనేక ఉద్యోగాలకి దరఖాస్తులు పంపి పంపి విసిగిపోయిన బాలుకి ఆ కొత్త ఉద్యోగ ప్రకటన ఊపిరిపోసింది. టెక్నికల్, కంప్యూటర్ చదువులకే అవకాశాలు వున్న ఈ రోజుల్లో బి.కాం గ్రాడ్యుయేషన్ చేసి అటు బిఇడీకి, ఇటు అకౌంట్స్‌కి పోలేక గుమాస్తా ఉద్యోగాన్ని వెదుకుతున్న నిరుద్యోగి బాలు.

ప్రకటన వివరాలను పేపర్లో చూసాడు బాలు. అదొక ఫైనాన్స్‌కంపెనీ. ఖాళీగా ఉన్న ఉద్యోగం ఒకటే. క్లర్క్ కమ్ టైపిస్టు. నెలకు జీతం రూ.800/- ఒక సంవత్సరం తరువాత రెగ్యులర్ చేస్తారు. అప్పుడు జీతం పెరుగుతుంది. తన క్వాలిఫికేషన్‌కు సరిపడిన ఉద్యోగం. పైగా ఊర్లోనే. ఈ ఉద్యోగం ఎలాగైనా సంపాదించాలి. నిర్ణయించుకున్నాడు బాలు. ప్రకటన క్రిందగా మరొక గమనిక. ఫైనాన్స్ కంపెనీ కనుక పదివేలు సెక్యూరిటీ డిపాజిట్ కట్టాలి. గమనిక చూసిన బాలుకి ఒక్కసారిగా నీరసం వచ్చేసింది. మళ్ళీ ఆలోచనలో పడ్డాడు. ముందుగా దరఖాస్తు చేసి తరువాత ఒక నిర్ణయానికి రావాలని నిశ్చయించుకొన్నాడు.

తండ్రి వారసత్వంగా ఇచ్చిన ఇంటిని పదివేలకు

తాకట్టు పెట్టి డిపాజిట్ చెల్లించి ఉ గంలో చేరాడు బాలు. అందరి అభినందనల మ క్లర్క్ సీటులో కూర్చున్న బాలుకి ఎవరెస్టు ఖరం ఎక్కినంత ఆనందాన్నిచ్చింది. ఆ ఆ ందం ఒక్కవారం రోజులే అని తెలీని బాలుకు రోజు రోజుకు పని వత్తిడి పెరగడం నెమ్మది తెలి సింది. ఫైనాన్స్ కంపెనీకి చెందినవేకాకుం ఓన రుగారి ఇతర వర్కులకు చెందిన కా ాలు టైపింగ్‌కు రావడంతో రోజు రాత్రి ఎ ుది, తొమ్మిది అవడం, ఉద్యోగం ఇంత కష్టవ అని పించింది. అయినా నెల కాగానే తీ న్న రూ.800/- జీతం అతని అలుపుని క్కు నెట్టి ఆనందాన్నిచ్చింది.

నెలలు గడిచేకొద్దీ బాలుపై పని త్తిడి మరింత పెరిగింది. ఇన్‌టైమ్‌లో వర్కు ప్లీట్ చేయడం లేదని మందలింపులు, త ాత మెమోలు అతని చేతికందాయి. సంవ రకాలం పూర్తిచేసిన బాలుకు ఆ ఉద్యోగం చేయ ం తన వల్ల కాదని తెలిపోయింది. తను మరొక ఉద్యోగం వెతుక్కుంటానని, తన డిపాజిట్ సొమ్ము తన



కివ్వమని అడిగిన బాలుకు, యాజమాన్యం చెప్పిన సమాధానంతో ప్రాణం తోడేసినట్టయ్యింది. ఫీల్డ్ స్టాఫ్ దగ్గర తప్ప ఆఫీసుస్టాఫ్ దగ్గర మేము సెక్యూరిటీ డిపాజిట్ వసూలు చేయలేదనీ, అటువంటి డిపాజిట్ కట్టివుంటే రశీదు తీసుకురమ్మని తెలపడంతో బాలుకి ఏంచెయ్యాలో తెలీలేదు. ఉద్యోగం వచ్చిన సంతోషంతో తను కట్టిన డబ్బుకి రశీదు తీసుకోకపోవడం, అయినా ఇక్కడే పనిచేస్తున్న నీకు రశీదు లెందుకోయ్ అన్నవాళ్ళిప్పుడు నోరు మెదపకపోవడంతో కళ్ళనీళ్ళ పర్యంతమయ్యింది. సంవత్సరం పాటు గొడ్డు చాకిరీ చేసిన తనకి తను కట్టిన డిపాజిట్ సొమ్ములోనించే నెల నెలా జీతాన్నిచ్చి పెద్ద ఉద్యోగాన్నిచ్చినట్టు ప్రవర్తించే ఇటువంటివారిని ఎవరేమి చేయగలరు. ఒక్క భగవంతుడు తప్ప. ఆక్రోశించింది బాలు అంతరాత్మ.

(ఇలాంటి కంపెనీలు ఎన్నో..బాలులాంటి అభాగ్యులెందరో)

**-కూచిమంచి నాగేంద్ర**
**(నర్సీపట్నం)**

# పశ్చాత్తాపం

**రేపుచేయబోయే ఇంటరు ్య కోసం అభ్యర్థుల అప్లికేషన్లు వున్న ఫైల్‌ని నా టేబుల్ ుద పెట్టాడు అటెండర్.**

దాన్నందుకుని పేపర్లు తిరగేస్తున్న నా అందులోని ఒక అప్లికేషన్ మనసు భగ్గుమనిమండేలా చేసింది.


వాడే... ముఖంలో మీసాలు రావడం మినహా పెద్ద మార్పేమీ లేదు. సన్నాఫ్ కె.శేషగిరి. ఆపేరు చూడగానే నా గుండె పెట్రోలు పోసినట్టు మరింత భగ్గుమంది.

ఒకప్పుడు వాళ్ళదీ మాదీ పక్క పక్క ఇళ్ళే. వాళ్ళ నాన్న మానాన్న స్నేహితులే. ఇద్దరు ఉమ్మడిగా వ్యాపారం చేసి నష్టపోయారు. మా నాన్న అది తన దురదృష్టమని మిన్నకుండిపోయారుగాని ఆ శేషగిరి మాత్రం వ్యాపారంలో నష్టం రావడానికి మానాన్నే కారకుడని నిందిస్తూ ప్రతిరోజూ గొడవ చేసేవాడు. అది ముదిరి ముదిరి ఆఖరికి రోడ్డెక్క దాకా వచ్చింది. మా నాన్న ్క సహించలేక ఇల్లమ్మేసి మమ్మల్ని ఈ ఊరు తీసుకొచ్చేశారు. ఆ తర్వాత ్పుడే ఆ రోగ్ పేరు..వాడి కొడుకు ముఖం (ఫోటోలో) చూడడం. 'పెద ి ఉద్యోగం కావాలట..ఉద్యోగం' కసిగా ఆ కాగితాల్ని ఫైల్ నుండి వేరుచేసి ాయర్ సొరుగులో కుక్కేశాను. నా పెదాలపై ప్రతీకారం తీర్చుకున్న పైశాచి ందం నాట్యం చేసింది.

సాయంత్రం నా ఆనందాన్ని మా న్నతో పంచుకోవడానికి అరగంట ముందే ఇంటికి బయల్దేరాను.

నాన్న ప్రశాంతంగా కూర్చుని పేపర్ చదువుతున్నాడు. నేను ఆయన దగ్గరకెళ్ళి "నాన్నా ఇన్నాళ్ళకి మన పగ తీర్చుకునే అవకాశం వచ్చింది. దాన్ని సద్వినియోగం చేసుకున్నాను" అని జరిగింది చెప్పాను వికృతంగా నవ్వుతూ.

మా నాన్న వెంటనే "ఎంతపని చేశావురా?" అని "పాపం శేషగిరి చాలా కష్టాల్లో వున్నాడు. ఉద్యోగం లేక పోషించే దిక్కులేక దుర్భరంగా బ్రతుకుతున్నాట్ట. కాళ్ళూ చేతులు బాగా ఆడుతున్నప్పుడు వయసులో వున్నప్పుడు అహంకారంగా అమానుషంగా ప్రవర్తించాడు. ఇప్పుడు తను చేసిన తప్పులన్నీ ఒక్కొక్కటిగా గుర్తుకొచ్చి మానసికంగా చిత్రవధ ననుభవిస్తున్నాట్ట. ముఖ్యంగా నాపట్ల ప్రవర్తించిన తీరు పదే పదే



తల్చుకుంటూ, భగవంతుడు తనకు సరైన శిక్ష విధించాడని కుమిలిపోతున్నాడట. నా స్నేహితుడు చెప్పాడు. వయసులో వున్న మనిషి మృగంలా ప్రవర్తిస్తాడు. వయసుడిగి శక్తినశించినప్పుడు చేసిన తప్పులు అనుక్షణం గుర్తుచేసి అత్మప్రశాంతంగా వుండనియ్యక పశ్చాత్తాపంతో దహించుకుపోయేలా చేస్తుంది. నేను ఏ చీకూచింతా లేకుండా నా వృద్ధాప్యాన్ని ఆనందంగా గడుపుతున్నానంటే నా బుజువర్తనే కారణం. నా కొడుకువైన నువ్వు కూడా అలాగే వుండాలని కోరుకుంటాను. నేను రెండుమూడు రోజుల్లో వెళ్ళి శేషగిరిని చూసొస్తాను" అన్నాడు.

'రేపు అతన్ని ఇంటర్వ్యూ చేసి క్వాలిఫైడ్ అయితే మంచి శాలరీ రికమెండ్ చెయ్యాలి' అనుకున్నాక మనసుమీద పెట్టిన బరువేదో తొలగిపోయి తేలికయిన భావన కలిగింది.

**-పి.వి. సుబ్బారాయుడు (సికింద్రాబాద్)**